**"యువభారతి" సాహితీ సాంస్కృతిక సంస్థ**

**రసమయి మరియు ఐఐఎంసి కళాశాల**

**సంయుక్తాధ్వర్యంలో**

## "తెలుగు వెలుగు" సమాఖ్య కార్యక్రమాలు

## ద్వితీయ సమావేశం

**తేది :** 1 డిసెంబర్ 2024, ఆదివారము **సమయం :** సాయంత్రం : 6.00 గం॥లకు

**వేదిక:** ఐ.ఐ.ఎం.సి కళాశాల సభా ప్రాంగణం, లక్డీకాపూల్, హైదరాబాద్.

విజయక్రాంతి
VOICE OF TELANGANA

# తెలుగు భాషా సాహిత్యాన్ని ప్రచారం చేయాలి

- మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనుంజయ్



ఐఐఎంసీ కాలేజీ ప్రాంగణంలో సమావేశంలో మాట్లాడుతున్న సూర్య ధనుంజయ్

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 1 (విజయక్రాంతి): తెలుగు సాహిత్యాకాశంలో యువభారతి వెలుగు దివ్వెలు ధృవతార లుగా వెలుగుతున్నట్లు వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనుంజయ్ పేర్కొన్నారు. తెలుగు భాషా సాహిత్య ప్రచారానికి యువ భారతి ఎంతో కృషి చేస్తోందని ఆమె తెలిపారు. యువభారతి, రసమయి సంస్థ, ఐఐఎంసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఐఐఎంసీ కాలేజీ ప్రాంగణంలో జరిగిన తెలుగు వెలుగు సమాఖ్య ద్వితీయ కార్యక్ర మానికి ఆమె ముఖ్య అతిథిగా హాజర య్యారు. యువభారతి వ్యవస్థాపకులు ఆచార్య వంగపల్లి విశ్వనాథం అధ్యక్షతన జరి గిన ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సమాఖ్య కార్యక్రమాల కరపత్రాన్ని ఆచార్య సూర్య ధనుంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు సాహిత్య విద్యార్థినిగా తాను యువభారతిని దగ్గరగా చూశానని, ఆ సంస్థ అద్భుతమైన గ్రంథాలను ప్రచురించినట్లు తెలిపారు. అవ ధాన ప్రక్రియ గురించి మరుమాముల దత్తాత్రేయ శర్మ ప్రసంగించారు. యువభా రతి అధ్యక్షుడు ఆచార్య ఫణీంద్ర అధ్యక్షతన తెలుగు భాషా సాహిత్యాల వైభవం అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. యువభారతి కార్యదర్శి జీడిగుంట, ఐఐ ఎంసీ కళాశాల ప్రిన్స్‌పాల్ కే రఘువీర్, డాక్టర్ ఎస్ నారాయణరెడ్డి, అక్కిరాజు సుందర రామకృష్ణ, సత్యాభారతి సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

# Young Bharati's services lauded

PNS ■ HYDERABAD

In the vast expanse of Telugu literature, Young Bharati shines like a glowing lamp and a pole star, said Veeranari Chakali Ailamma University Vice-Chancellor Acharya Surya Dhanunjaya. She mentioned that Young Bharati is making significant efforts in promoting Telugu language and literature. She spoke as the chief guest at the second event of the Telugu Velugu Samakhya, which was held at the campus of IIMC College in the city, organised jointly by Young Bharati, Rasamai organisation and IIMC College.



Veeranari Chakali Ailamma University Vice-Chancellor Acharya Surya Dhanunjaya speaking at Telugu Velugu Samakhya meeting

During the event, Acharya Vangapalli Vishwanatham, the founder of Young Bharati, presided over the function. On this occasion, Acharya Surya Dhanunjaya unveiled the brochure of the Telugu Velugu Samakhya programmes. As a student of Telugu literature, she shared her close experience with Young Bharati and praised the organisation for publishing outstanding books, with Mahanti being one of the most remarkable among them.

METRO INDIA

# 'Yuvabharati shines as a guiding star in Telugu literature'

METRO INDIA NEWS | HYDERABAD

Veeranari Chakali Ailamma Women's University (VCIWU) Vice Chancellor Professor Surya Dhanunjay said "Yuvabharati is shining like a guiding star in the realm of Telugu literature."

VC Surya Dhanunjay highlighted the Yuvabharati's relentless efforts in promoting the Telugu language and literature.

She made these remarks as the chief guest at the second session of the Telugu Velugu Samakhya, jointly organized by Yuvabharati, Rasamai Samstha, and IIMC College, held at the IIMC College campus. The event was presided over by Professor Vangapalli Vishwanatham, the founder and convenor of Yuvabharati.

During the event, Professor Surya Dhanunjay unveiled the brochure of the Telugu Velugu Samakhya programs. She expressed her close association with Yuvabharati as a student of Telugu literature, appreciating the organization's remarkable publications. She

**VC Surya Dhanunjay highlighted the Yuvabharati's relentless efforts in promoting the Telugu language and literature.**

particularly praised their significant work, Mahanti, as an outstanding contribution to Telugu literature.

Marumamula Dattatreya Sharma delivered a talk on the Avadhanam tradition, while a poetry symposium on the theme "The Grandeur of Telugu Language and Literature" was held under the leadership of Professor Phanindra, President of Yuvabharati.

Prominent participants included Yuvabharati Secretary Jedigunta, IIMC College Principal K Raghuveer, faculty member Kalyani, Dr S Narayana Reddy, Akkiraju Sundara Ramakrishna, and Satkalabharati Satyanarayana, among others.



02/12/2024 | Main Edition
| Page : 4
Source : https://epaper.metroindia.net/

epaper.eenadu.net

# సాహిత్యంలో యువభారతి కృషి అభినందనీయం

ఖైరతాబాద్: సాహిత్య ప్రచారంలో యువభారతి కృషి అభినందనీయమని చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనుంజయ్ అన్నారు. లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాల సమావేశ ప్రాంగణంలో యువభారతి, రసమయి సంస్థ, ఐఐఎంసీ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన తెలుగు వెలుగు సమాఖ్య ద్వితీయ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. యువభారతి ప్రచురించిన 'మహతి' ఎంతో మహత్తు కలిగిన గ్రంథమని ఆమె పేర్కొన్నారు. అవధాన ప్రక్రియపై మరుమాముల దత్తాత్రేయ శర్మ మాట్లాడారు. యువభారతి అధ్యక్షుడు ఆచార్య ఫణీంద్ర నేతృత్వంలో కవి సమ్మేళనం నిర్వహించారు. యువభారతి వ్యవస్థాపక సమావేశకర్త ఆచార్య వంగపల్లి విశ్వనాథం సభాధ్యక్షత వహించారు. ఐఐఎంసీ ప్రిన్సిపల్ కె.రఘువీర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూర్య ధనుంజయ్

Date : 02/12/2024 EditionName : TELANGANA( HYDERABAD ) PageNo : 08



కార్యక్రమంలో మాట్లాడుతున్న చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం వీసీ సూర్యధనుంజయ్

## తెలుగు సాహిత్యాకాశంలో 'యువభారతి' వెలుగు దివ్వెలు

ఖైరతాబాద్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యాకాశంలో యువభారతి వెలుగు దివ్వెలు ధ్రువతారలుగా వెలుగుతున్నాయని చాకలి ఐలమ్మ విశ్వ విద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఆచార్య సూర్యధనుంజయ్ అన్నారు. ఆదివారం యువభారతి, రసమయి సంస్థ, ఐఐఎంసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాలలో తెలుగు వెలుగు సమాఖ్య రెండవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై సమాఖ్య కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగు సాహిత్య విద్యార్థినిగా తాను యువభారతిని దగ్గరగా చూశానని, అద్భుతమైన గ్రంథాలను రచించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యువభారతి కార్యదర్శి జీడిగుంట, ఐఐఎంసీ కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్, ప్రతినిధులు కల్యాణి, డాక్టర్ ఎస్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

# తెలుగు సాహిత్యాకాశంలో యువభారతి వెలుగు దివ్వెలు



**నవతెలంగాణ-సుల్తాన్ బజార్**

తెలుగు సాహిత్యాకాశంలో యువభారతి వెలుగు దివ్వెలు ధ్రువతారలుగా వెలుగుతున్నారని వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య సూర్య ధనుంజయ్ అన్నారు. యువభారతి తెలుగు భాషా సాహిత్యాల ప్రచారం కోసం ఎంతో కృషి చేస్తోందని ఆమె చెప్పారు. నగరంలోని ఐబీఎంసీ కళాశాల ప్రాంగణంలో యువభారతి, రసమయి సంస్థ, ఐబీఎంసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన తెలుగు వెలుగు సమాఖ్య ద్వితీయ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యువభారతి వ్యవస్థాపక సమావేశకర్త ఆచార్య వంగపల్లి విశ్వనాథం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు సమాఖ్య కార్యక్రమాల కరపత్రాన్ని ఆచార్య సూర్య ధనుంజయ్ ఆవిష్కరించారు. తెలుగు సాహిత్య విద్యార్థినిగా తాను యువభారతిని దగ్గరగా చూశానని, ఆ సంస్థ అద్భుతమైన గ్రంథాలను ప్రచురించిందని, వాటిలో మహంతి చాలా గొప్ప మహత్తు కలిగిన గ్రంథమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అవధాన ప్రక్రియ గురించి మరుమాముల దత్తాత్రేయ శర్మ ప్రసంగించారు. యువభారతి అధ్యక్షుడు ఆచార్య ఫణీంద్ర అధ్యక్షతన తెలుగు భాషా సాహిత్యాల వైభవం అనే అంశంపై కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో యువభారతి కార్యదర్శి జీడిగుంట, ఐబీఎంసీ కళాశాల ప్రిన్సిపాల్ కె.రఘువీర్, అధ్యాపకురాలు శ్రీమతి కళ్యాణి, డాక్టర్ ఎస్. నారాయణరెడ్డి, అక్కిరాజు సుందర రామకృష్ణ, సత్యకళాభారతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Date: 03/12/2024, Edition: HYDERABAD, Page: 10
Source : https://epaper.navatelangana.com/

# తెలుగు సాహిత్యాకాశంలో యువభారతి వెలుగుదివ్వెలు

**మన తెలంగాణ/హిమాయత్‌నగర్ :** తెలుగు సాహిత్యాకాశంలో యువభారతి వెలుగు దివ్వెలు ధృవతారలుగా వెలుగుతున్నాయని, వీరనారి చాకలి ఐలమ్మ విశ్వ విద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఆచార్య సూర్య ధనుంజయ్ పేర్కొన్నారు. యువభారతి తెలుగు భాషా సాహిత్యాల ప్రచారం కోసం ఎంతో కృషి చేస్తున్నదని ఆమె తెలిపారు. నగరంలోని ఐబిఎంసి కళాశాల ప్రాంగణంలో యువభారతి, రసమయి సంస్థ, ఐబిఎంసి కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన తెలుగు వెలుగు సమాఖ్య ద్వితీయ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు సమాఖ్య కార్యక్రమాల కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు సాహిత్య విద్యార్థినిగా తాను యువభారతిని దగ్గరగా చూశాని, ఆ సంస్థ అద్భుతమైన గ్రంథాలను ప్రచురించిందని వాటిలో మహంతి చాల గొప్ప మహత్తు కలిగిన గ్రంథమని ఆమె వెల్లడించారు. యువభారతి అధ్యక్షుడు ఆచార్య ఫణీంద్ర అధ్యక్షతన తెలుగు భాషా సాహిత్యాల వైభవం అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. యువభారతి సమావేశకర్త వంగపల్లి విశ్వనాథం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మరుమాముల దత్తాత్రేయ శర్మ, యువభారతి కార్యదర్శి జీడిగుంట, ఐబిఎంసి కళాశాల ప్రిన్స్‌పల్ కె.రఘువీర్, అధ్యాపకురాలు కళ్యాణి, డా.ఎస్ నారాయణరెడ్డి, అక్కిరాజు సందరరామకృష్ణ, సత్యాకాభారతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

